www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 8 అక్టోబర్ 2025

5

తూర్పుగోదావరి



మహనీయులకు ఘన నివాళి

ప్రజాశక్తి -దేవరపల్లి

గురజాడ అప్పారావు 110వ వర్ధంతి, ఎల్లాప్రగడ సుబ్బారావు 130వ జయంతి సందర్భంగా దేవరపల్లి బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాటల పోటీలను రామన్నపాలెం జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వందమంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సీనియర్స్ మరియు జూనియర్స్ విభాగాల్లో సత్తిరెడ్డి మేఘన, సోమిశెట్టి ప్రియదర్శిని, లంక నవ్యశ్రీ దుర్గ, ఎర్రగొల్ల భవాని, బొందల భాగ్యశ్రీకి మొదటి, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాలకు అభినందన జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ సభ్యులు ఉండవల్లి కృష్ణారావు, ఆచంట సుభాష్ చంద్రబోస్, జడ్డు అనిల్, నలమాటి లలిత, స్కూల్ ఇంచార్జ్ వేముల రాజు, ఉపాధ్యాయులు కుమారి, ఉష తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్య ప్రయివేటీకరణ తగదు

- పిపిపి విధానం రద్దుకు జెడ్‌పి తీర్మానం
- అధికార, ప్రతిపక్ష నాయకుల వాగ్వాదం
- వాకౌట్ చేసిన వైసిపి జెడ్‌పిటిసిలు

ప్రజాశక్తి - కాకినాడ

వైద్య విద్య ప్రయివేటీకరణ తగదని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం అభిప్రాయపడింది. వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రయివేట్ వ్యక్తులకు అప్పగింతను రద్దు చేయాలని జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మెజార్టీ సభ్యులు సమర్థించడంతో ఆమోదం పొందింది. ఈ విషయంపై అధికార ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రస్తుత సాగులో ఉన్న ఖరీఫ్ పంటలకు యూరియా, నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని సమావేశం అధికారులను కోరింది.

ఉమ్మడి తూర్పు గోదావరి జడ్‌పి సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక జడ్‌పి జిఎంసి బాలయోగి సమావేశ మందిరంలో ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్‌సిలు సోము వీర్రాజు, అనంత సత్య ఉదయ భాస్కర్, పేరాబత్తుల రాజశేఖరం, కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, రంపచోడవరం ఐటిడిఎ పిఒ బి.స్మరణ్‌రాజ్, తూర్పు గోదావరి జిల్లా డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఆర్‌ఒ కె.మాధవి, ఎంఎల్‌ఎలు జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జెడ్‌పి సిఇఒ వివిఎస్.లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తొలుత సోమవారం అనారోగ్యంతో మరణించిన కరప ఎంపిడిఒ బి.కృష్ణగోపాల్ మృతికి సంతాపం తెలిపారు. అనంతరం జెడ్‌పి ఛైర్మన్ అజెండా చర్చను ప్రారంభిస్తుండగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేట్ సంస్థలకు అప్పగించడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య, నిరుపేదలకు వైద్య సాయం దూరం అవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలని సభ తీర్మానం చేయాలని వైసిపి జెడ్‌పిటిసిలు డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర శాసన సభ, శాసన మండలిలో చర్చ జరిగి ప్రభుత్వం వివరణ ఇచ్చిన దృష్ట్యా జెడ్‌పి సమావేశంలో చర్చ అవసరం లేదని కూటమి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. దీనిపై వైసిపి ప్రజాప్రతినిధులు నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. జెడ్‌పి ఛైర్మన్ వేణుగోపాలరావు వారికి నచ్చజెప్పి సభకు తిరిగి ఆహ్వానించి వైద్య కళాశాలల అంశంపై చర్చకు అనుమతించారు. పిపిపి విధానం పేరుతో వైద్య కళాశాలలను ప్రయివేట్ సంస్థల పరం చేయడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో ఉండదని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు సీట్లు, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు కావని వైసిపి ప్రజాప్రతినిధులు వ్యతిరేకత వ్యక్తం చేశారు. నిధుల కొరతను అధిగమించి మెరుగైన వైద్య విద్య, వైద్య సేవలను సత్వరం పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకే పిపిపి విధానం అవసరమని కూటమి పార్టీ ప్రజాప్రతినిధులు సమర్థించారు. ఈ దశలో వైద్య కళాశాలలను పిపిపి విధానంలో అప్పగింతను రద్దు చేయాలని జెడ్‌పి ఛైర్మన్ ప్రవేశపెట్టిన తీర్మానం మెజారిటీ సభ్యుల మద్దతుతో ఆమోదం పొందింది. అనంతరం అజెండాలో అంశాల చర్చలో వ్యవసాయం, ఇరిగేషన్, గిరిజన సంక్షేమం, వైద్యం, ఉపాధి హామీ తదితర అంశాలపై సభ్యులు రైతులు, ప్రజల సమస్యల పరిష్కారానికి సర్వసభ్య సమావేశం విస్తృతంగా చర్చించింది. తొలుత వ్యవసాయ శాఖ సమీక్షలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రైతులు ఖరీఫ్ పంటలకు ఎదుర్కొంటున్న యూరియా కొరతపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన మూడేళ్లలో యూరియా సరఫరా, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కొరతకు కారణాలపై అధికారులను వివరణ కోరారు. కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి విజకుమార్ పరిస్థితిని సభ్యులకు వివరిస్తూ, 2023తో పోలిస్తే 2025 ఖరీఫ్‌లో 3 వేల మెట్రిక్ టన్నులు అధికంగా యూరియా పంపిణీ చేశారని, పానిక్ పర్చేజ్ కారణంగా కొరత ఎదురవుతోందని తెలిపారు. ప్రస్తుతం యూరియా బఫర్ స్టాక్ ఉందని, రైతుల అవసరాలకు ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. ఇరిగేషన్ అంశం చర్చలో ఈ ఖరీఫ్‌లో 4.79 లక్షల ఎకరాల్లో రైతులు పంటల సాగు చేపట్టగా, ఇప్పటి వరకూ 60 టిఎంసిల నీటిని సరఫరా చేశామని, ప్రస్తుతం గోదావరిలో చేరిన సర్‌ప్లస్ నీటిని 1300 క్యూసెక్కుల స్థాయిలో సరఫరా చేస్తున్నామని, సీలేరు జలాలను అగ్రిమెంట్ చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. గిరిజన సంక్షేమం అంశంపై చర్చలో గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలల కొకసారి ఐటిడిఎ పాలక మండలి సమావేశాలు నిర్వహించాలని ఏజెన్సీ ప్రాంత జెడ్‌పిటిసిలు కోరారు. అందుకు ఐటిడిఎ పిఒ స్మరణ్‌రాజ్ అంగీకరించారు. వైద్య ఆరోగ్య సమీక్షలో ఇటీవల తుని ఏరియా ఆసుపత్రిలో ప్రసవించిన మహిళ మృతి చెందిన సంఘటనకు దారి తీసిన పరిస్థితులు, నిర్లక్ష్యంగా వ్యవహించిన వారిపైన చర్యలు చేపట్టాలని తొండంగి జెడ్‌పిటిసి కోరారు. ఈ అంశంపై జిజిహెచ్ వైద్యులతో విచారణ జరిపిస్తున్నామని, బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.



జెడ్‌పి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి

పని గంటల బిల్లును ఉపసంహరించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం


నిరసన తెలుపుతున్న సిఐటియు నేతలు

ఎపిలో ప్రభుత్వం కార్మికులకు పని గంటలను 8 నుంచి 10 గంటలకు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శ్యామలా సెంటర్ వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ మాట్లాడుతూ కార్మికవర్గం అంతర్జాతీయంగా పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మార్చడం దుర్మార్గం అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్‌లోని అంశాలను రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అమలు చెయ్యడాన్ని ఖండించారు. ఎపి అసెంబ్లీలో ఎన్‌డిఎ పార్టీలు అన్నీ కలిసి ఫ్యాక్టరీలు, షాపులు, సంస్థల్లో పని చేసే కార్మికుల పని గంటల పెంపును ఆమోదించారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి పీస్ వర్కర్ కనీస వేతనాలు పెంచని ప్రభుత్వం పని గంటలు పెంచడాన్ని విమర్శించారు. మహిళలకు రక్షణ కొరవడుతున్న పరిస్థితులు ఉన్న సమయంలో రాత్రి షిఫ్ట్‌లో పని చేయాలని చట్టం చెయ్యడం దుర్మార్గం అన్నారు. కార్మిక వర్గంపై కనీసమైన చిత్త శుద్ధి ఉంటే బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బిల్లుకు వ్యతిరేకంగా కార్మికవర్గం తమ నిరసనను తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు టి.అరుణ్, ఎస్.ఎస్.మూర్తి, బి.పూర్ణిమారాజు, ఎస్.వెంకటేశ్వరావు, సోమేశ్వరావు, ఐ.సుబ్రహ్మణ్యం, శేషరావు, కాంతారావు, సత్తిరాజు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లు

ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి-నల్లజర్ల

20 ఏళ్లుగా పేద ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఆశాలు కనీస వేతనాలు నోచుకోకపోవడం అత్యంత బాధాకరమని సిఐటియు జిల్లా నాయకులు కొక్కిరిపాటి వెంకట్రావు అన్నారు. మంగళవారం నల్లజర్ల, పోతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎదుట ఆశాలు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం నల్లజర్ల పిహెచ్‌సి వైద్యాధికారి మనోజ్, పోతవరం పిహెచ్‌సి నోడల్ అధికారి అందుగుల కృష్ణకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ 20 ఏళ్లుగా క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు కాకపోవడంతో వాళ్ల కుటుంబాలు పస్తులు ఉంటున్నాయన్నారు. అరకొర జీతాలు చెల్లించి ప్రభుత్వం చేతులు దులిపేసుకుంటోందన్నారు. అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని, నేటికీ దాని ఊసే ఎత్తకపోవడం దారుణం అన్నారు. ఆశాలను పర్మినెంట్ చేస్తే ఉద్యోగ భద్రత కలుగుతుందన్నారు. నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలని, జాతీయ పండుగలు, వారంతపు క్యాజువల్ సెలవులు ఇవ్వాలని, 5జి మొబైల్ ఫోన్, సిమ్ ఇవ్వాలని, టిఎ, డిఎలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు తక్షణమే పరిష్కరించకుంటే నవంబర్‌లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.జయమ్మ, ఎన్.శాంతికుమారి, డి.లక్ష్మి, కె.మరియమ్మ, వి.రత్నమాల, ఎం.ధనలక్ష్మి, కె.రాణి, ఈ.దుర్గ, కె.క్రాంతి, సిహెచ్.సౌదామణి, సిహెచ్.సత్యవతి, సిహెచ్.రాజేశ్వరి పాల్గొన్నారు.

నేడు గోపాలపురంలో మెగా ఉద్యోగ మేళా

ప్రజాశక్తి-నల్లజర్ల

యువతకు ఉద్యోగవకాశాలు కల్పనే ధ్యేయంగా ఉన్నత చదువులు అభ్యసించిన నిరుద్యోగ యువత కోసం ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు సాయంతో బుధవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఎపి వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జివివి.ప్రసాద్ తెలిపారు. నల్లజర్ల బస్ కాంప్లెక్స్ పక్కన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో ఈ మెగా క్యాంపు నిర్వహిస్తున్నామని, పదో తరగతి నుంచి పీజీ వరకూ విద్యార్హత కలిగిన యువతకు ఉద్యోగావకాశ కల్పన కోసం 25 కంపెనీలు 5 వేల ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందు కొచ్చాయన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనేలా కషి చేయాలని నాయకులందరికీ ఎంఎల్‌ఎ ఇప్పటికే దిశానిర్ధేశం చేశారని తెలిపారు. జాబ్ మేళాకు వచ్చే వారు తమ సర్టిఫికెట్లు, రెజ్యూమే రెండు సెట్లు తీసుకు రావాలన్నారు. తమతో పాటు అభ్యర్థులు ఆధార్ కార్డు తీసుకొచ్చి వేదిక వద్దనే రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. ఈ అవశాకాశాన్ని యువత వినియోగించుకోవాలని సూచించారు.


సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ కీర్తి చేకూరి

జిజిహెచ్‌ను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం జిజిహెచ్‌ను సందర్శించారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై కలెక్టర్ ఆరా తీశారు. పలు వార్డులు, పరికరాలు, రికార్డులను పరిశీలించారు. మందుల నిల్వలు, పరీక్షల నిర్వహణ, అవుట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న సేవలపై సవివరంగా చర్చించి, ఎటువంటి రాజీ లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. రోగులు వైద్య పరీక్షల కోసం బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా అన్ని సౌకర్యాలు ఆస్పత్రిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఆస్పత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను మెరుగు పరచాలని, రోజువారీ పరిశీలనతో పారిశుధ్యంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి కావాల్సిన సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పనపై తగిన ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. అనంతరం జిజిహెచ్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ తనిఖీలో జిజిహెచ్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ బి.సౌభాగ్యలక్ష్మి, జిజిహెచ్ స్పెషల్ ఆఫీసర్ ఎస్.భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

సిజెఐపై దాడికి పలుచోట్ల నిరసన

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్‌పై జరిగిన దాడి పట్ల జిల్లావ్యాప్తంగా మంగళవారం నిరసన తెలిపారు. రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యం, లౌకిక వివాదంపై మొత్తం దేశ విలువ మీద జరిగిన దాడిగా అభివర్ణించారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యాన టి.అరుణ్ అధ్యక్షతన చేపట్టిన నిరసనలో డి.ఎం.ఆర్.శేఖర్, ఇ.విజయ్‌పాల్, ఎల్‌వి.ప్రసాద్, టికె.విశ్వేశ్వరరెడ్డి, మద్రి బాబ్జి, బర్రే కొండబాబు, దాసి వెంకటరావు, ఆరిఫ్, జువ్వల రాంబాబు, షరీఫ్ మాట్లాడారు. మతోన్మాదులు, మనువాదులు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం ద్వారా దేశ రాజ్యాంగాన్ని ఏమైనా చేయగలమనే ఉన్మాదానికి తెగించారని విమర్శించారు. దాడికి పాల్పడింది ఒక వ్యక్తి కాదని, రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న మనువాద సంస్కృతి, భావజాల ఆధిపత్యం నుంచి చేసిన దాడిగా చూడాలని అన్నారు. చీఫ్ జస్టిస్ బాధ్యతలు చేపట్టిన వెంటనే మహారాష్ట్ర పర్యటనకు వెళ్లినప్పుడే ప్రొటోకాల్ పాటించకుండా బిజెపి ప్రభుత్వం అవమాన పరిచిందన్నారు. యావత్ సమాజం ఈ దాడిని ముక్త కంఠంతో ఖండించాలన్నారు. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో మనువాదాన్ని, మతోన్మాద శక్తులను ఎదిరించి రాజ్యాంగాన్ని కాపాడు కుందామని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.పవన్, ఎస్ఎస్.మూర్తి, కర్రి రామకృష్ణ, ఖరీముల్లాఖాన్, జయకర్, కోరుకొండ చిరంజీవి, అంబటి సత్యనారాయణ, జె.సుబ్బారావు, భీమయ్య, రూపస్‌రావు, భాస్కర్, రాంబాబు, మురళి, జ్యోతి పాల్గొన్నారు.


నిడదవోలులో..

ఆర్ట్స్ కళాశాల వద్ద ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై.భాస్కర్, ఎన్.రాజా మాట్లాడారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పైనే మతోన్మాదులు దాడికి తెగబడ్డారన్నారు. లహరి, జ్యోతి, సౌమ్య, భాగ్యలక్ష్మి, అమృత, సంధ్య, బాలాజీ, కనక, కార్తిక్, హేమంత్, మౌళి, సాయి పాల్గొన్నారు.




రాజమహేంద్రరంలో..

నిడదవోలు అంబేద్కర్ చౌక్ వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు దాడిని తీవ్రంగా ఖండించారు. నిడదవోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాడిని ఖండిస్తూ కోర్టు ముందు నిరసన తెలిపారు. ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంబూరి శ్రీమన్నారాయణ మాట్లాడారు. ఈమని గ్రీష్మ కుమార్, మల్లిడి రామిరెడ్డి, లంకాడ గణపతి, తోరం సూరిబాబు, కోనేటి మల్లేశ్వర రావు, బాపినీడు, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలుకు స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డు

ప్రజాశక్తి-నిడదవోలు

స్వచ్ఛ భారత్ మిషన్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా జిల్లా స్థాయిలో నిడదవోలుకు స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డు లభించింది. ఈ అవార్డ్‌ను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషరావు ద్వారా నిడదవోలు చైర్‌పర్సన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ టిఎల్‌పిఎస్ఎస్.కృష్ణవేణి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బంగారు శ్రీహరి, మామిడిపల్లి కృష్ణవేణి ప్రజా ఆరోగ్య కార్మికులు ఇద్దరికి ఉత్తమ సేవలకుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిడదవోలు మున్సిపాలిటీ పరిశుభ్రత కార్యక్రమాలలో చూపిన కృషి ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషరావు మాట్లాడారు మున్సిపాలిటీ అధికారులను సిబ్బందిని అభినందిస్తూ, పరిశుభ్రతా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. పట్టణంలో పరిశుభ్రత, వ్యర్థ నిర్వహణ, ప్రజా అవగాహన కార్యక్రమాల్లో విశేష ఫలితాలు సాధించి, జిల్లా స్థాయిలో ముందంజలో ఉందని, ఈ అవార్డు మున్సిపాలిటీ సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, పట్టణ ప్రజలకు గౌరవకరమైన గుర్తింపు తెచ్చిందని మున్సిపల్ కమిషనర్ అన్నారు. ఈ సందర్భంగా పాలకవర్గం సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎలు ఆదిరెడ్డి శ్రీనివాసు, ముప్పిడి వెంకటేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంఎల్‌సి సోము వీర్రాజు, జాయింట్ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


రాంబాబును సత్కరిస్తున్న ఎస్‌పి తదితరులు

స్వర్ణాంధ్రకు అవార్డు పట్ల హర్షం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఉత్తమ స్వచ్ఛత సేవా సంస్థగా ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం హర్షనీయమని జిల్లా అదనపు ఎస్‌పి ఎన్‌బిఎం.మురళీకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 27 ఏళ్లుగా పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ కోసం స్వర్ణాంధ్ర విశేష సేవలు అందించిందని కొనియాడారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర నిర్వాహకులు గుబ్బల రాంబాబుని ఘనంగా సత్కరించారు. ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ మారిశెట్టి జితేంద్ర, విశ్రాంత డిఎస్‌పి వాసంశెట్టి గోపాలకృష్ణ, హీరో షోరూం అధినేత చింతా ప్రసాద్‌రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రత్యేక సదరం శిబిరాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో రీ అసెస్‌మెంట్‌కు అప్పీలు చేసుకొన్న వికలాంగుల కోసం నేటి నుంచి సదరం శిబిరాలు రాజమహేంద్రవరం, అనపర్తి ఏరియా ఆసుపత్రుల్లో ప్రారంభం కానున్నాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ శాతం వైకల్యం ఉండి పెన్షన్ పొందడానికి అర్హత లేని వారిగా గతంలో నోటీసులు అందుకున్న వారికి తిరిగి పునర్ పరిశీలన చేయడానికి ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇప్పటికే సంబంధిత పెన్షన్‌దారులకు ఎంపిడిఒల ద్వారా ఏయే తేదీల్లో హాజరు కావాలో తెలియజేసినట్టు తెలిపారు. ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్ల ద్వారా పునర్‌మూల్యాంకనం కోసం దరఖాస్తు చేసుకున్న వారికే నోటీసులు జారీ చేశామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా పున్ఃపరిశీలనలో మొత్తం 2,231 మంది వికలాంగ పెన్షన్‌దారులు ఉన్నట్లు తెలిపారు. గతంలో పెన్షన్ పొందుతున్నప్పటికీ అర్హత లేని వారికి నోటీసులు జారీ చేసినవారి కోసం ప్రత్యేక సదరం శిబిరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. రాజమహేంద్రవరం నియోజకవర్గానికి చెందిన వారికి రాజమహేంద్రవరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, అనపర్తి నియోజకవర్గానికి చెందిన వారికి ఏరియా ఆసుపత్రి, అనపర్తిలో అక్టోబర్ 8వ తేదీన శిబిరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

కొవ్వూరులో జిఎస్‌టి ప్రయోజనాలపై అవగాహన

ప్రజాశక్తి-కొవ్వూరు

సూపర్ జిఎస్‌టి సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు టౌన్‌లోని 13వ వార్డు దగ్గు వారి రామాలయం ఏరియాలో మంగళవారం ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి జిఎస్‌టి తగ్గింపు వల్ల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. వివిధ రకాల వస్తువులపై ప్రభుత్వం తగ్గించిన జిఎస్‌టి గురించి ప్రజలకు వివరించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, దాయన రామకృష్ణ, వేమగిరి వెంకట్రావు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-కొవ్వూరు

కొవ్వూరులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు సిఎం సహాయ నిధి నుంచి అందిన చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. కాపవరం, ఐ.పంగిడి, వాడపల్లి, వేములూరు, ధర్మవరం, ఆరికిరేవుల, తోగుమ్మి, సీతంపేటకు చెందిన 12 మందికి సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.5,70,693 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపిపి కాకర్ల నారాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, వేమగిరి వెంకట్రావు, పెనుమాక జయరాజు తదితరులు పాల్గొన్నారు

కలెక్టరేట్‌లో ఘనంగా వాల్మీకి జయంతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి జ్ఞానం ద్వారా రామాయణాన్ని రచించి వాల్మీకి మహర్షిగా పేరుగాంచారన్నారు. జ్ఞానం ఉంటే మనిషి సాధించలేని దేమీ లేదన్నారు. సిపిఒ ఎల్.అప్పలకొండ కుటుంబ విలువలు, పాలనా సూత్రాలు, సమాజ శ్రేయస్సు వంటి ఎన్నో జీవన సూత్రాలను వాల్మీకి మహర్షి అందించారన్నారు. బిసి వెల్ఫేర్ ఆఫీసర్ బి.శశాంక, ట్రైబల్ ఆఫీసర్ కెఎన్.జ్యోతి, ముత్యాల సుబ్బారావు పాల్గొన్నారు.

పిహెచ్‌సిల్లో పాము, కుక్క కాటు వ్యాక్సిన్స్

ప్రజాశక్తి-పెరవలి, నల్లజర్ల

కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముకాటు, కుక్క కాటుకు వాక్సిన్స్ అందుబాటులో ఉన్నాయని పిహెచ్‌సి సిబ్బంది తెలిపారు.

నల్లజర్ల పిహెచ్‌సిలో వ్యాక్సిన్స్ అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి ఇన్‌ఛార్జి వైద్యాధికారి డాక్టర్ మనోజ్ వెల్లడించారు. ప్రస్తుతం వర్షాలు విస్తతంగా పడుతున్న వేళ పొలాల్లో పాములు సంచారం అధికంగా వుండే అవకాశం ఉంటుందని, రైతులు వాటి బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, ఒకవేళ ఎవరైనా పాము కాటుకు గురైతే వెంటనే అందుబాటులో ఉన్న ప్రభుత్వాసుపత్రికి వెళ్ళాలన్నారు.

వినియోగదారుల చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు మంగళవారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎస్.ప్రసన్నశ్రీని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అనంతరావు మాట్లాడుతూ యువత వినియోగదారులుగా తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవడం అత్యవసరమని తెలిపారు. నేడు వేగంగా మారుతున్న మార్కెట్ వ్యవస్థలో విద్యార్థులు జాగ్రత్తగా, చట్టపరంగా అవగాహనతో ఉండాలని అందుకు అవసరమైన అవగాహనా సదస్సులు నిర్వహిస్తామన్నారు. వైస్‌ఛాన్సలర్ ఈ ప్రతిపాదనను అభినందిస్తూ, విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కళాశాలల్లో వినియోగదారుల అవగాహన సదస్సులు, వర్క్‌షాప్‌లు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులలో చట్టాలు మరియు న్యాయ పరమైన అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వైస్ ఛాన్సలర్‌కు అనంతరావు మొక్కను అందించి అభినందించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వి. స్వామి పాల్గొన్నారు.

చాగల్లు పంచాయతీకి ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-చాగల్లు

స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర-2025 అవార్డుకు చాగల్లు గ్రామపంచాయతీ ఎంపికయ్యాంది. ఈ అవార్డు వచ్చేందుకు కృషి చేసిన చాగల్లు పంచాయతీ కార్యదర్శి ఆలీ, ఇతర పంచాయతీ కార్యదర్శులులకు, చాగల్లు గ్రామ సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, క్లాప్ మిత్రలకు, ఇతర సిబ్బందికి డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.శ్రవణ్ కుమార్ అభినందనలు తెలిపారు.

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

హత్య కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 3న తునిలో జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి శ్రీహరిరాజు తెలిపారు. మంగళవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఈ కేసు వివరాలను ఆయన వెల్లడించారు. తుని రైల్వే ఫ్లై ఓవర్ కింద యువకుని మృతదేహం ఉన్నట్లు వచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. మృతదేహంపై గాయాలు ఉండటంతో హత్యగా నిర్ధారించి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కేసులో మృతుడు నర్సీపట్నం మండలం ఎరకన్నపాలెంకు చెందిన తాతా అప్పలనాయుడు(37)గా గుర్తించామని తెలిపారు. మృతుని వద్ద ఉన్న సెల్‌ఫోన్, నగదు కోసం ఆశపడి చిత్తు కాగితాలు ఏరుకునే ఇద్దరు బొద్దు సురేష్, త్రా ప్రసాద్ ఇనుప రాడ్డుతో తలపై కొట్టి హత్య చేసినట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఆయన తెలిపారు.

ఆలయ కమిటీ సభ్యులపై కేసు

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని కె.ఇ.చిన్నిపాలెం గ్రామంలో విజయదశమి వేడుకల్లో అశ్లీల ప్రదర్శనలు నిర్వహించేలా ప్రోత్సహించిన ఆలయ కమిటీ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణమాచార్యులు తెలిపారు. విజయదశమి వేడుకల సందర్భంగా సోమవారం రాత్రి హిజ్రాలతో డాన్సుల ప్రదర్శన చేస్తున్నట్లు వచ్చిన సమాచారంతో దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో హిజ్రాలు పరారవ్వగా టాటా మ్యాజిక్ వ్యాన్‌తోపాటు, డిజె బాక్సులను స్వాధీనం చేసుకుని ఆలయ కమిటీ సభ్యులు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-గోపాలపురం

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గుడ్డిగూడెం శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కామవరపుకోటకు చెందిన పలివెల సురేష్ వ్యవసాయ కూలి పనులు చేస్తుంటారు. దసరా సందర్భంగా తన భార్యాపిల్లలను మండలంలోని కరగపాడులో ఉన్న అత్తగారింటికి వచ్చారు. సోమవారం రాత్రి 9 గంటలు దాటిన తర్వాత సొంత ఊరు కామవరపుకోటకు బైకుపై బయల్దేరి వెళ్తుండగా గుడ్డిగూడెం శివారులో గుర్తు తెలీని వాహనం ఢీకొట్టింది. తలకు బలమైన రక్త గాయాలు కాగా వెంటనే అతనిని రాజమండ్రి సాయి హాస్పిటలకు తరలించగా పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు.

కాలువలోకి దూకిన బాలిక

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మోర్త గ్రామానికి చెందిన కొప్పుల పూజిత దమ్మెన్ను కాలువలోకి దూకిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. మండలంలోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. బాలిక కాలేజీ నుంచి సాయంత్రం ఇంటికి తిరిగి వెళుతూ దారిలో ఒకసారి బస్ ఆపమని కిందకు దిగి, పక్కనే ఉన్న కాలువలోకి దూకేసింది. ఉదయం యథావిధిగా కాలేజీకి వెళ్ళిన పూజిత సాయంత్రం తిరిగి వచ్చేటప్పుడు ఒక్కసారిగా కాలువలోకి దూకడం తోటి విద్యార్థులను దిగ్భ్రాంతికి గురి చేసింది. విద్యార్థిని పూజిత కోసం పోలీస్, రెవెన్యూ యంత్రాంగం గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

13 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం పౌర సరఫరాల శాఖ అధికారులు అక్రమంగా తరలిస్తున్న 13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఎంఎస్ఒ గులుగూరి బాపిరాజు తెలిపిన వివరాలివి. మంగళవారం తెల్లవారు ఝామున అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. కృష్ణా జిల్లా ఉయ్యూరు నుంచి కాకినాడ జిల్లా పిఠాపురం వెళుతున్న ఒక వ్యాన్‌లో 13,750 కేజీల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బియ్యం విలువ రూ.6,32,500 ఉంటుందని, వ్యాన్‌ను సీజ్ చేసి బియ్యం యజమాని గొల్లప్రోలుకు చెందిన గారపాటి రాజు, వ్యాన్ డ్రైవర్ పిఠాపురం చెందిన కోరసిక విజయ్‌పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

బైకులు ఢీకొని ఇద్దరు మృతి

ప్రజాశక్తి-రాజానగరం

రెండు బైకులు ఎదురుగా అతి వేగంగా ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని నందరాడ శివారులో మంగళవారం చోటు చేసుకుంది. దీనిపై పోలీసులు తెలిపిన వివరాలివి.. రాజానగరం సుబ్బారావు కాలనీ చెందిన గుద్దిరెడ్డి సత్యనారాయణ (30) కోరుకొండ నుంచి బైకుపై ఇంటికి వస్తున్నాడు. కొవ్వూరుకు చెందిన మేర్ల శ్రీనివాస్(45) కోరుకొండ వైపు బైకుపై వెళుతున్నాడు. ఇద్దరూ వేగంగా వెళుతూ ఒకరికొకరు నందరాడ శివారులో ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు సత్యనారాయణకు జుట్టు కూలిగా పని చేస్తున్నారు. అతడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు.


ఎసిమిషనరీని స్వీకరిస్తున్న ఛైర్మన్, ఇఒ

ఆలయానికి ఎసి బహూకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానికంగా ఉన్న శ్రీదేవి భూదేవి సమేత నవ జనార్ధన స్వామి ఆలయానికి రూ.65 వేల విలువ గల ఎసిని పెనికేరుకు చెందిన అంగర శ్రీనివాసాచార్యులు (రిటైర్డ్ హెచ్ ఎం) మంగళవారం బహూ కరించారు. ఆలయ గర్భాలయంలో ఎసి లేకపోవడాన్ని ఆయన గుర్తించారు. మంగళవారం ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఆలయ ఇఒ బి.నరేంద్ర కుమార్‌లకు శ్రీనివాసాచార్యులు ఎసిని అందజేశారు. ఆయనను పలువురు అభినందించారు. కార్యక్రమంలో అర్చకులు అంగర భగవాన్ ఆచార్యులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బొబ్బారాంబాబు, అయినవిల్లి శ్రీనివాస్, ఏలూరు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వికాస సంస్థ కృషి అభినందనీయం

ప్రజాశక్తి - అమలాపురం

నిరుద్యోగ యువత ప్రగతి కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వికాస సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన మినీ జాబ్ మేళాలో సుమారు 123 మంది అభ్యర్థులు హాజరు కాగా వీరికి ముఖాముఖి ఇంటర్వ్యూలు, అర్హత ధ్రువ పత్రాల పరిశీలన చేసి 81 మంది అభ్యర్థులను ఉద్యోగాల కల్పనకై ఎంపిక చేసి నియామకపు ఉత్తర్వులు అందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు సేవా రంగాలు సమన్వయం తో వికాస సంస్థ నిరుద్యోగ యువత భవిష్యత్తు కొరకు కృషి చేస్తుందన్నారు. జాబ్ మేళా అనేది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఒక అద్భుత కార్యక్రమమన్నారు. నిరుద్యోగ యువత ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరచుకుని నైపుణ్యాలను పెంచు కోవడం ద్వారా ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. యువత కెరీర్‌కు జాబ్‌మేళాలు ఉపకరిస్తాయని అన్నారు జాబ్‌మేళా ద్వారా వివిధ రంగాలలో అవకాశాలను చేజిక్కిం చుకుని జీవన ప్రమాణాలు మెరుగు వచ్చుకోవాలన్నారు. జాబ్ మేళా నిర్వహణలో అర్హతా ప్రమాణాలు సాధారణంగా పదవ తరగతి ఉత్తీర్ణత నుంచి డిగ్రీలు వరకు మరియు వివిధ రకాల నైపుణ్యాల ఆధారంగా అభ్యర్థులు మంచి అవకాశాలు పొందాలన్నారు.. సమాజంలో నిరుద్యోగాన్ని తగ్గించేందుకు ప్రయివేటు సంస్థలు తమ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా యని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎంపికైన అభ్యర్థులు కంపెనీలకు వెళ్లిన తరువాత వారి యొక్క యోగ క్షేమాలను ఆయా కంపెనీల సహకారంతో పర్యవేక్షించాలని ఎవరికీ ఏ అసౌకర్యం కలుగ కుండా మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ వికాస సంస్థ ప్రతినిధులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వికాస పథక సంచాలకులు కెలచ్చారావు, మేనేజరు గోళ్ళ రమేష్, హెచ్ఆర్ పవన్‌కుమార్, ఎం.రవితేజ తదితరులు పాల్గొన్నారు.


ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

నాణ్యత పాటించకపోతే ప్రజారోగ్యంపై ప్రభావం

ప్రజాశక్తి - అమలాపురం

హోటల్స్ ఆహార తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వంటి సమస్యలు ప్రజారోగ్యం మీద తీవ్ర ప్రభావం చూపుతాయని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ హోటల్స్ ఆహార తయారీ వ్యాపారాలలో విపరీతమైన కల్తీ నాణ్యత లోపం నిల్వ సరుకుల సరఫరా జరుగుతోందని వెలువెత్తుతున్న ఫిర్యాదులపై జిల్లా యంత్రాంగం స్పందించి జెసి జిల్లాలోని ఆహార తయారీ కేంద్రాల తనిఖీకి ఆదేశంారన్నారు. మంగ ళవారం జిల్లా వ్యాప్తంగా జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఏడు ముఖ్యమైన పట్ట ణాల్లో పౌరసరఫరాల శాఖ ఆహార భద్రత శాఖ తూనికల కొలతల శాఖల ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు జరిగాయన్నారు. దాదాపు 200 ప్రదేశాల్లో ఏకకాలంలో జరిగిన తనిఖీల్లో గుర్తించిన అనేక లోపాలపై తక్షణమే చర్య తీసుకున్నామని అన్నారు. ఈ విషయంలో జెసి స్పందిస్తూ ఎక్కడా కూడా ఆహార కల్తీలుగాని నాణ్యతలేని ఆహారాన్ని అనారోగ్యాన్ని కలిగించే ఆహారాన్ని సరఫరా చేయడాన్ని సహించబోమన్నారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని ఈ విధమైన తనిఖీలు విస్తృ తంగా చేపట్టనున్నట్లు తెలిపారు అన్ని హోటల్స్ రెస్టారెంట్లు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సూచించిన నియమాలను తప్పక పాటించాలన్నారు. కానీ కొన్ని చోట్ల ఈ నిబంధనలు పాటించకపోవడంతోఆహారం కల్తీ అవ్వడం లేదా నాణ్యత తగ్గడం జరుగుతోందన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ఆయా యజమాన్యాలు వ్యవహరిం చాలని ఆదేశించారు. నిల్వ మరియు కాలం చెల్లిన పదార్థాలు, హానికర పదార్థాలు ఆహార తయారీలో విని యోగించరాదన్నారు. నాణ్యత నియంత్రణ కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలకు ఆయా యాజ మాన్యాలు బాధ్యత వహిం చాల్సి ఉంటుం దన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే ఆహార కల్తీలో ఫుడ్‌సేఫ్టీ, తూనికలు కొలతలు విషయంలో తూనికలు కొలతల శాఖ జరిమానాలు విధించడం తోపాటుగా లైసెన్స్ రద్దు వంటి చర్యలు తీసుకుంటామన్నారు. భద్రతతో కూడిన ఆహారం అందించకపోతే వ్యాపా రాలను పూర్తిగా రద్దు చేయాల న్నారు ఈ తనిఖీలలో జిల్లా తూనికల, కొలతల అధికారి విశ్వేశ్వరరావు, జిల్లా ఆహార భద్రత అధికారి రామయ్య, పౌరసరఫరాల శాఖ ఉప తహశీల్దార్లు పాల్గొన్నారు


హోటల్‌లో తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

స్వచ్ఛాంధ్ర అవార్డు రావడంపై హర్షం

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక ప్రభుత్వాసుపత్రికి 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' అవార్డు రావడంపై ఆసుపత్రి సిబ్బంది, స్థానికులు మంగళవారం హర్షం వ్యక్తంచేశారు. జిల్లాలో ఈ పురస్కారాన్ని దక్కిం చుకున్న ఏకైక ఆసుపత్రి ఇదే కావడం విశేషం. ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ జి.దుర్గాప్రసాద్ కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మెమెంటోతో పాటు ప్రశంసాపత్రాన్ని ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు. ఆసుపత్రి లో అందజేస్తున్న మెరుగైన సేవలు, పరిశుభ్రత, నిర్వహణకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.



అవార్డు అందుకుంటున్న ఆసుపత్రి సూపరింటెండెంట్

ప్రజా సమస్యలపై చర్చించని కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి-రాజోలు

ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూటమి ప్రభుత్వం ప్రజాసమస్యలపై కూడా చర్చించకుండా సభా సమయం అంతా వృథా చేయడం దారుణమని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తెన్నేటి కిషోర్ అన్నారు. మంగళవారం రాజోలులో ఆయన స్వగృహం నందు ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో కిషోర్ మాట్లాడుతూ సుమారు ఎనిమిది రోజుల పాటు జరిగిన శాసనసభ సమావేశాల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనుమతితో 120 మంది పైగా శాసన సభ్యులు మాట్లాడారని అన్నారు. కూటమికి చెందిన ఎంఎల్‌ఎలు ప్రజా సమస్యలు పరిష్కారంచేయుటలో గాని, ప్రజా సమస్యలు స్పీకర్ దృష్టికి తీసుకురావడంలోగాని, మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్.జగన్ వెలుగులోకి తీసుకువచ్చిన మెడికల్ కళాశాల ప్రయివేటీకరణ అంశాన్ని గాని సభలో ప్రస్తావించేందుకు ముందుకు రాకపోవడం ప్రజలంతా గమనించారని అన్నారు. సభా సమయం అంతా ఎంఎల్‌ఎలు, మంత్రులు సిఎం చంద్రబాబు నామస్మరణ, మంత్రి లోకేష్ జపంతోనే గడిపారని కిషోర్ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఎంఎల్‌ఎలు మంత్రుల మెప్పు కోసం కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి చేయించాలని కోరారు.


మాట్లాడుతున్న తెన్నేటి కిషోర్


మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న రాష్ట్ర నాయకులు, చేనేతకు కార్మికులు

చేనేత సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం.

రాష్ట్రంలో చేనేత కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదని రాష్ట్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఎఐటియుసి పేర్కొన్నారు. ప్రభు త్వం నుంచి రావలసిన సుమారు నైజ4 కోట్లు బకాయిల కోసం చేనేత కార్మికులు అంగర లో చేనేత గణపతి చేనేత సహకార సంఘం వద్ద పది రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో మంగళవారం వారు పాల్గొని సంఘీభావం తెలిపారు. చేనేత కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, కోశాధికారి బత్తూరి మోహన్‌రావు, ఉపాధ్యక్షులు కడుపు కన్నయ్య, సమితి సభ్యులునల్లా రామారావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళతామన్నారు. అనంతరం చేనేత కార్మికులు మోకాళ్ళపై నిలబడి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రసార కమిటీ ఛైర్మన్ వాసా రామ చేనేత కార్మికులకు తమ సంఘీ భావం తెలిపారు. కార్యక్రమంలో అంగర చేనేత కార్మికులు తేలు సత్య నారాయణ,శలా వీర్రాజు, గుండా రపు సత్య నారాయణ, కొలువుల శివకుమార్, బల్లా కోటేశ్వరరావు, ఎం.గణేశ్వర రావు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

ప్రజాశక్తి - మండపేట

ద్వారపూడిలో ప్రసంగ తరంగిణి, చేకూరి కాశీ విశ్వనాథ రాజు జడ్‌పి ఉన్నత పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సవితాల సుబ్రహ్మణ్యం అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో సంస్కృత పండితులు గొర్తి వెంకటరమణ, రామ సుబ్రహ్మణ్యం శర్మ వాల్మీకి కవిత్వ సౌందర్యం అనే అంశంపై సందేశాన్ని అందజేశారు. పండితులు సుబ్రహ్మణ్య శర్మ, జీవశాస్త్ర ఉపాధ్యాయులు కొల్లి గాబ్రియల్‌లను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల మాజీ విద్యా కమిటీ ఛైర్మన్ అడబాల వెంకటరాజు, బుల్లపు అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు గండి స్వామి ప్రసాద్, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం జి.శివభాస్కర్, యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు దంగేటి శ్రీనివాసరావు తదితరులు, పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఒఎన్‌జిసి చమురు సంస్థ కార్యకలాపాల వల్ల నష్టపోయిన మత్స్యకారులకు నష్టపరిహారం ఇప్పిం చాలని కోరుతూ కె గంగవరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మత్స్యకారులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను వివరిస్తూ ఒఎన్‌జిసి అధికారులు నష్టపరిహారం చెల్లించే విషయంలో వివక్ష చూపి స్తున్నారని అన్నారు. దిగువ ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులకు ఇటీవల సంభవించిన దరియాలతిప్ప బ్లో అవ్ విషయంలో వర్తించే నష్టపరిహారం ఎగువ ప్రాంత మత్స్యకారులకు కూడా వర్తింపజేయాలన్నారు. పైపులైన్ విషయంలో ఇచ్చిన విధంగా బ్లో అవుట్ విషయంలో కూడా నష్టపరిహారం గతంలో మాదిరిగా వర్తింప చేయాలని మత్స్యకారులకు నష్టపరిహారం పంపిణీలో అసమానతలు పాటిస్తున్నారని అన్నారు. యానాం వద్ద పైపులైన్ వేసి డ్రెడ్జింగ్ చేయడం వల్ల తామంతా జీవనోపాధి కోల్పోయామన్నారు. ఒఎన్‌జిసి చమురు సంస్థ కొత్తగా మరో పైపులైన్ వేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని, గతంలో పైపులైను వేసినప్పుడు ఇచ్చిన నష్టపరహారాన్ని అన్ని మత్స్యకార గ్రామాలకు ఇచ్చేలా చూడాలని కోరారు.

అధికారులతో మాట్లాడతాను: మంత్రి సుభాష్

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మత్స్యకారులు నష్టపోకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఎపి మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి చిట్టిబాబు, పెమ్మాడి సత్తిబాబు, ఓలేటి సుబ్రహ్మణ్యం, దోమ ఆది నారాయణ, పెమ్మాడి సాల్మన్ రాజు, పంతాడి రమేష్ వర్మ, కోటిపల్లి, కూళ్ల, దంగేరు, మసకపల్లి, బ్రహ్మపురి, వాసాల రేవు, కోట తదితర గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు.


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న మత్యకారు లు

పత్రికా ప్రకటన



కీ॥శే॥ తాళ్ళ సత్యనారాయణ (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, గోపవరం, డో.నెం. 2-145/1 కాపురస్తురాలు తాళ్ళ నాగవేణి, W/o. తాళ్ళ సత్యనారాయణ (లేటు) గారి భార్య ఇచ్చిన పత్రికా ప్రకటన.

నా భర్త **తాళ్ళ సత్యనారాయణ** గారు గోపవరం గ్రామంలో మా ఇంటి వద్ద 05-11-2006 సం॥రంలో మరణించారు. వీరి మరణం గోపవరం గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: తాళ్ళ నాగవేణి
W/o. సత్యనారాయణ (లేటు)
డో.నెం. 2-145/1, గోపవరం గ్రామం
ఉప్పలగుప్తం మండలం, సెల్: 7416230236

నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో, కాకినాడ

I.A. No. 522/2023 and I.A. No. 445/2024 in F.D.P. No. 986/2018 O.S. No. 544/2014

మధ్యన:
శ్రీమతి నల్ల నరసమ్మ **-పిటీషనరు/వాది**
మరియు
శ్రీమతి నల్ల వెంకటలక్ష్మి, వగైరాలు **-రెస్పాండెంట్లు/ ప్రతివాదులు**

టు:
రెస్పాండెంటు నెం-5: శ్రీమతి యాళ్ళ సూర్యలక్ష్మి, భర్త: సోమరాజు, వయస్సు 48 సం॥లు, హౌస్ వైఫ్, హిందూ, డో.నెం. 8-186, తూరంగిపేట, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ.
రెస్పాండెంటు నెం-6: శ్రీమతి చవటపల్లి మహాలక్ష్మి, భర్త: బాబ్జి, హిందూ, వయస్సు 56 సం॥లు, హౌస్ వైఫ్, డో.నెం. 59-5-6/1, ఫోస్టర్‌పేట, జగన్నాథపురం, కాకినాడ-2.

పై నెంబరు పిటీషనులో మరియు I.A. No. 522/2023, I.A. 445/2024 పిటీషన్లులో 5 మరియు 6 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిమార్లు కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను పుచ్చుకొనక త్రిప్పివేయుచున్నారు. పై నెంబరు కేసు **ది. 14-10-2025వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** వాయిదా అయివున్నది. కావున మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వి.వి.కేశవ రమణారావు
అడ్వకేట్, వినుకొండవారి వీధి
కాకినాడ, కాకినాడ-533001
తేది:30-9-25 సెల్:9848048497

వేలం ప్రకటన

మహారాజశ్రీ 5వ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, కాకినాడ

E.P. No. 73/2024 in O.S. No. 271/2020

మధ్యన:
కంటిపూడి అయ్యన్న ప్రసాద్ **-డిక్రీ హోల్డరు**
మరియు
చవ్వాకుల శ్రీనివాస్ **-జె.డి.ఆర్.**

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి వేలపు యిస్తిహార్ షరతులకు లోబడి **ది. 27-10-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు నందు బహిరంగ వేలం వేయబడును. కావలసినవారు పాడుకొనవచ్చును. ఇతర వివరములకు డి.హెచ్.ఆర్. ప్లీడరు గారి వద్ద గాని, లేక నాజరు గారి ఆఫీసు వద్ద గాని తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం కాకినాడ జిల్లా, బిక్కవోలు సబ్ రిజిస్ట్రీలో చేరిన పెదబ్రహ్మదేవం గ్రామం తాలూకు సర్వే నెం. 437/19, పాత డోరు నెం. 8-142, కొత్త డోరు నెం. 8-170, ఆర్.సి.సి. రూఫ్ డాబా ఇంటిలో కొట్టుకు హద్దులు.
తూర్పు: చవ్వాకుల సూర్యనారాయణ గారి ఇల్లు. **దక్షిణం:** రోడ్డు. **పడమర:** పేపకాయల రాముడు గారి ఇల్లు. **ఉత్తరం:** మామిడాల సత్తెయ్య గారి ఇల్లు.
డి. హెచ్.ఆర్. వాల్యూ: రూ. 3,00,000/-
అమీనా వాల్యూ: రూ. 3,50,000/-
జె.డి.ఆర్. వాల్యూ: రూ. ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వి.వి.కేశవ రమణారావు
అడ్వకేట్, వినుకొండవారి వీధి
కాకినాడ, కాకినాడ-533001
తేది:7-10-25 సెల్:9848048497

CHANGE OF NAME

I, **Kotamsetti Bangari, W/o. Kotamsetti Sai Babu,** Resident of D.No.3-16, Gowda Street, Samisragudem, NIdadavole, E.G. District, Andhra Pradesh-534301, hereby inform that in my **Passport No. X0612478,** my parents names are wrongly mentioned in my passport i.e. father name is **Ramana Selam (Old Name)** instead of **Bullionkanna Pinumalla (New Name)** and mother name is **Narasamma Selam (Old Name)** instead of **Nagamma Pinumalla (New Name).** Therefore, from today onwards, please use the correct name s of my parents names as father name is **Bullionkanna Pinumalla (New Name)** and mother Name is **Nagamma Pinumalla (New Name)** for all further purposes.

వేలం ప్రకటన

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

ఇ.పి. నెం. 33/2023
ఓ.యస్. నెం. 750/2011

Between:
Gangisetti Vijaya Veera Venkata Surya Satyanarayana @ Chantibabu, S/o. late Veerraju, Hindu, aged 58 years, Cultivation, Palacherla Village, Rajanagaram Mandal, E.G.Dt., ***...DHr***
AND
1. Eeda @ Veedhi Kanaka Durga Prasad (died)
2. Veedhi Visalakshi, W/o. late Kanaka Durga Prasad, Hindu, aged 54 years, House wife, D.No. 23-14-4/1B, Subhash Nagar, 42nd Ward, Lalitha Nagar, Ward No.12, Rajahmundry.
3. Veedhi Sudhakar, S/o. late Kanaka Durga Prasad, Hindu, aged 34 years, D.No. 23-14-4/1B, Subhash Nagar, 42nd Ward, Laliths Nagar, Ward No.12, Rajahmundry.
4. Veedhi Jitendra, S/o. late Kanaka Durga Prasad, Hindu, aged 32 years, D.No. 23-14-4/1B, Subhash Nagar, 42 nd Ward, Lalitha Nagar, Ward No. 12, Rajahmundry. ***...JDrs***

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్స్ తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో ది. 24-10-2025వ తేదీన **ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు:
East Godavari District, Rajanagaram Sub Registrar, Rajanagaram Mandalam, Velugubanda Panchayat Board, Velugubanda Vilage, Zeriot y land in R.S. No. 313 in full extent of Ac. 16.22 cents on the Northern side an extent of Ac. 2.00 cents on the Western side of extent of Ac. 1.00 cents on the Northern side an extent of Ac. 0.30 cents of land bounded by:
EAST: Chagalnadu Canal. **SOUTH:** Land sold to V.Aimutyala Rao. **WEST:** Land belonging to Pragada Lakshmi. **NORTH:** Land belonging to Peddisetty Narayana Rao.
Within the above boundaries an extent of Ac. 0.45 cents of land with all its easementary rights etc.,

DHR విలువ : రూ. 18,00,000/-
అమీనా విలువ : రూ. 18,00,000/-
మార్కెట్ విలువ: రూ. 18,00,000/-
JDr విలువ : ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

బి.శ్రీనివాస్, అడ్వకేట్
డో.నెం. 89-17-31/21
చైతన్యనగర్, మోరంపూడి
రాజమండ్రి, రాజమండ్రి
ది.06-10-2025 సెల్: 9701332960

IN THE COURT OF THE IIIrd ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, KAKINADA
OS 105 /2025

Between:
Janachaitanya Housing (P) Limited represented by its authorized agent Buddharaju Treimurthula Venkatapathi Raju, s/o Late Suryanarayana raju,aged 59 years, Divisional Branch manager, Janachaitanya Housing (P) Limited, Kakinada Branch,Near Subhaniketan High school, Ramanayya peta, Kakinada Rural mandal ***...Plaintiff***
AND
Bandi Satyanarayanamma ***...Defendant***

PUBLIC NOTICE ISSUED BY THE PLAINTIFF UNDER ORDER I RULE 8 (2) OF THE CODE OF CIVIL PROCEDURE, 1908

Take notice that the above suit has been instituted by the plaintiff against the defendant for declaration of the title of the plaintiff and its purchasers are the absolute owners of Plaint "C" schedule property consequently direct the defendant to vacate and deliver vacant possession of the same to the plaintiff within the time fixed by the honorable court after demolishing the constructions made therein and in case, if the defendant failed to deliver vacant possession of the plaint" C" schedule property after demolishing the constructions made therein to the plaintiff within the time stipulated by the Honorable Court, to permit the plaintiff to get the vacant possession of the plaint "C" schedule property after demolishing the constructions made therein by due process of law and for other reliefs in a representative capacity for itself and also on behalf of its purchasers, who purchased the plots from the plaintiff's company in respect of the plot numbers specifically mentioned in the plaint" C" schedule in LP No 75/2002 of Sai Venket Venture floated by the plaintiffs Company and also all the persons similarly interested in plaint "C" schedule property which is more particularly described in the schedule annexed to this notice.

The honorable court was pleased to order notice by its order dated 15 9-2025 in IA 1573 /2025 in OS 105 /2025 granted permission under Order 1 Rule 8 CPC to plaintiff to sue in representative capacity for itself and also on behalf of all such persons who purchased the plots shown in notice "C" schedule property from plaintiff's company having the same interest in the subject matter of the suit.

Any person who has a similar interest in the subject matter of the suit and who wishes to be made a party to the proceedings may apply to the court on or before 27-10-2025 from the date of publication of this notice.

This notice is Issued as per the direction of the Honorable IIIrd Additional District Court, Kakinada by its Order dated 15 -9-2025 In IA 1573/2025 in OS 105 /2025.

Plaint Schedule filed by the Plaintiff
Plaint A schedule property

East Godavari district present Kakinada District,Kakinada Sub registrar, present Sarpavaram Sub registrar, Ramanayya peta Gram Panchayat, Ramanayyapeta village,RS No 259/2, 0.95 cents in total extent of ac 16.47 cents within the following boundaries.

EAST: Land Of Gompa Narayanamurthy. **SOUTH:** Pakkurthi Gangaraju and others. **WEST:** Gubbala Appalanarasamma and Gompa Narayana murthy land. **NORTH:** Dinavahi Perraju land.

An extent of 0.95 cents =16.47 hectors of land within the above boundaries with all easement rights etc.,

Plaint B schedule property

East Godavari district, present Kakinada District, previously Kakinada Sub registrar and now Sarpavaram Sub registrar, Kakinada rural mandal, Ramanayyapeta village, RS No 259/2 an extent 968 square yards or 0.20 cents vacant site covered by advocate commissioners plan plot no 1,2,9,10,11,and 12 of Item no 1 attached to the partition final decree within the following boundaries.

EAST: Land Of others. **SOUTH:** site covered by plot no 3, 8, 13 covered by advocate commissioners plan. **WEST:** land of others. **NORTH:** Land of others.

An extent of 968 square yards or 0.20 cents of vacant land within the above boundaries with all easement rights etc.,

Plaint 'C' schedule property

East Godavari district, present Kakinada District, previously Kakinada Sub AUFregistrar and now Sarpavaram Sub registrar, Kakinada rural mandal, Ramanayyapeta village, RS No 259/2 an extent 968 square yards or 0.20 cents vacant site with a shed shown in the rough plan attached to plaint consists of the following plot numbers with extent of which was shown as ABCD in the said plan and the same consists of the following plots and its extent .Plot bearing no 1345 part 20.50 square yards, Plot bearing no 1346 part 15.30 square yards, Plot bearing no 1356 part 15.20 square yards, Plot bearing no 1357 part 180 square yards, Plot bearing no 1358 part 209 square yards, Plot bearing no 1359 part 160 square yards, Plot bearing no 1360 part 60.10 square yards, Plot bearing no 1361 part 10.20 square yards, Plot bearing no 1378 part 32.20 square yards, Plot bearing no 1395 part 22.20 square yards and 33 feet road an extent of 243.30 square yards making a total of 968 square yards = Ac 0.20 cents of vacant site in the approved lay out bearing no LP 75/2001 obtained by plaintiff's Company from DTCP, Hyderabad in Sai Venkat venture with in the following boundaries.

EAST: part of plot no 1395 and 33 feet road of LP 75/2001. **SOUTH:** plot no 1378 part,1395 part and 33 feet road of LP 75/2001. **WEST:** plot 1345 part,1357 part and 1356 part of LP 75/2001. **NORTH:** plot no 1345 part,1359 part,1360 part and 1361 part of LP 75/2001.

An extent of 968 square yards or 0.20 cents of vacant land within the above boundaries with all easement rights etc

BHADRIRAJU SUBBARAO
Dt:07-10-2025 Advocate, Kakinada
Kakinada Cell: 9390209021

మహారాజశ్రీ గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), ప్రత్తిపాడు
O.S. No. 272/2023

Between:
చామర్తి దుర్గాప్రసాద్ **-పిటీషనరు/వాది**
AND
షేక్ మెహబూబ్ **-రెస్పాండెంట్/ ప్రతివాది**

ప్రకటన

పై నెంబరు కేసును పై కోర్టులో వాది/పిటీషనరు, రెస్పాండెంట్/ ప్రతివాదిపై దాఖలు చేసినారు. రెస్పాండెంట్/ ప్రతివాది అయిన షేక్ మెహబూబ్, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లాకు శ్రీయుత కోర్టు వారి నుండి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపినా తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నారు. రెస్పాండెంట్/ ప్రతివాది అయిన షేక్ మెహబూబ్ హాజరుపై గౌరవనీయ కోర్టు వారు ది. 09-10-2025వ తేదీ నాటికి వేసినారు. **ది. 09-10-2025వ తేదీన** రెస్పాండెంట్/ ప్రతివాది పై కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తన ఆక్షేపణలు తెలియజేయవలెనని, అట్లు కాని యెడల పరోక్షమున కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరుపై)

బొంగులూరి మధుబాబు
అడ్వకేట్, డో.నెం.8-71
ఆర్.సి.యం.స్కూల్ వీధి, ప్రత్తిపాడు
సెల్: 9849138626

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు యందు
Debtor I.P. No. 23/2025

మధ్య:
ముషిణి రవి రాంప్రసాద్ **-పిటీషనరు**
మరియు
1. కొప్పల త్రినాధ్ కుమార్ @ జగదీష్
2. చప్పిడి రామకృష్ణ @ కిట్టయ్య
3. రాయుడు సత్తిరాజు
4. బొక్కా నాగరాజు
5. ఏలూరి ప్రవీణ్
6. శిరం శ్రీరామ కనకదుర్గారావు
7. చప్పిడి మురళీకృష్ణ **-రెస్పాండెంట్లు**

ఈ నెంబరు Debtor I.P. లో పై పిటీషనరు ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయమని పైన పేర్కొన్న రెస్పాండెంట్లు పై Debtor I.P. ఫైల్ చేసియున్నారు. సదరు పిటీషను ది. 13-10-2025వ తేదీనకు వాయిదా అయియున్నది. కావున ఈ కేసులో ఎవరికైననూ ఎటువంటి ఆక్షేపణలు, క్లయిమ్‌లు ఉన్న యెడల **ది. 13-10-2025వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మనవి చేసుకొనవలెను. లేని యెడల సదరు పిటీషనులో శ్రీ కోర్టు వారు తదుపరి చర్యలకు ఆర్డరు వేయుదురు అనియు పేర్కొనడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)

అమలాపురం **కె.వి.వి.శ్రీనివాసరావు**
07-10-2025 అడ్వకేటు, అమలాపురం

నోటీసు
మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ. నెం.86/2025 ఇన్ ఇ.ఎ. నెం. 76/2019
ఇన్ ఇ.ఎ. నెం. 92/2017
ఈ.పి. నెం.49/2023 ఇన్ ఓ.యస్.నెం. 264/2010

బిట్వీన్ :
Lanka Koteswara Rao (died) and others
..... పిటీషనర్స్ / 3rd JDR
ఎదిరి
Gali Sarada and others
.... రెస్పాండెంట్స్/ DHRs

To,
Respondent 2 / JDR 2 :
Kanneganti Durganand, S/o Late Gopi chand, D.No. 16-23-65/2, Pallam Raju Street, Kakinada.
Respondent 3/ JDR 3 :
Manthena Satyanarayana Raju, S/o Bheema Raju, D/No. 8-23, Tunangi Villae, Kakinada Rural Mandal, Kakinada.

పై నెంబరు దావాలో EA 86/2025 పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 22-10-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేదీ : 22-10-2025

ఎం.శ్రీనాథ్‌రెడ్డి,
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 98854 61238